
KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL
బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 234 సోమవారం 24 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05
Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్‌సభను ఇంకా కొనసాగిస్తున్నారా



- మోదీ సర్కార్‌పై జైరాం రమేశ్ విమర్శలు
- 'డీలిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం అమిత్ షా 2/3 మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా?'
- లోక్‌సభ ప్రొరోగేషన్ ఆలస్యం వెనుక దురుద్దేశాలు ఉన్నాయా
- కేంద్రంపై జైరాం రమేశ్ ధ్వజం



## పరిశ్రమలకు కొత్త ఊపు

- ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్‌కు ఉంది
- బంగాల్‌లో రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు రాజ్‌నాథ్ శంకుస్థాపన
- జీఆర్ఎస్ఈకి మూడు, యంత్ర ఇండియాకు రెండు ప్రాజెక్టులు
- కొత్త ప్రాజెక్టులతో ఉద్యోగాలు, ఎంఎస్ఎంఈలకు అవకాశాలు పెరుగుతాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



### ఏపీ లిక్కర్ రవాణా స్కాం

## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్

- ఏపీ మద్యం రవాణా కుంభకోణంలో మాజీ మంత్రి కారుమూరి అరెస్ట్
- హైదరాబాద్ కొండాపూర్‌లో అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు
- ఇప్పటికే కారుమూరి కుమారుడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేసిన దర్యాప్తు సంస్థ
- రూ.195 కోట్లకు పైగా ఖజానాకు నష్టం జరిగిందని ప్రధాన ఆరోపణ
- ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో తప్పని అరెస్ట్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆదివారం అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ కాగా, తాజాగా కారుమూరి అరెస్ట్‌తో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఇటీవల కారుమూరి నాగేశ్వరరావు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. జూలై 29న ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన - మిగతా3లో

# విశాఖ వేదికగా 'బ్రిక్స్' క్రీడా తీర్మానం

- కీలక ప్రతిపాదనలు చేసిన భారత్
- విశాఖపట్నంలో ముగిసిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం
- క్రీడల్లో పరస్పర సహకారానికి సభ్య దేశాల ఉమ్మడి ప్రకటన
- క్రీడా ఉత్పత్తుల తయారీ, సంప్రదాయ క్రీడలపై భారత్ కీలక ప్రతిపాదనలు
- 'మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా' నినాదంతో ముందుకు వెళ్లాలన్న కేంద్ర మంత్రి
- భేటీకి ముందు విశాఖలో బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా జరిగిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం-2026 విజయవంతంగా ముగిసింది. క్రీడారంగంలో సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన 'బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటన'కు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చర్చలు, పరస్పర గౌరవం, సమ్మిళితత్వంతో ముందుకు సాగాలని దేశాలు పునరుద్ఘాటించాయి. భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల క్రీడా మంత్రులు, సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధి, భవిష్యత్ సహకారంపై కీలక ప్రాధాన్యతలను చర్చించారు. సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేవలం ప్రకటనలకే పరిమితం కాని బలమైన బ్రిక్స్ క్రీడా భాగస్వామ్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. "అథ్లెట్లు, కోచ్‌ల మార్పిడి, ఉమ్మడి పోటీలు, క్రీడా విజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో వాస్తవ వేదికలను సృష్టించాలి" అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ తన క్రీడా వ్యవస్థను సమూలంగా మారుస్తోందని, క్షేత్ర స్థాయి నుంచి పతకాల వేదిక వరకు అవకాశాలను సృష్టిస్తోందని - మిగతా3లో

### కేసు నుంచి తప్పించండి

# ఎంతైనా ఇస్తాం!

- జనసేన ఎంపీ లింగమనేని కుమారుడు సంజూష్ యాక్సిడెంట్ చేసిన కేసులో పోలీసులతో భారీ మొత్తంలో సెటిల్‌మెంట్
- నిందితుడి కుటుంబం, మాదాపూర్ ఠాణాలో ఓ ఉన్నతాధికారి ఒకే సామాజిక వర్గం కావడంతో సయోధ్య
- అందుకే ఘటన జరిగిన ఐదు రోజులపాటు దాచిపెట్టిన పోలీసులు
- ఎఫ్ఐఆర్‌లో అనుకూల సెక్షన్ల నమోదుపై అధికారులపై రాష్ట్ర పోలీసు బాస్ ఆగ్రహం
- నేడు పోలీసులకు చేరనున్న ఎంవీఐ సమగ్ర నివేదిక




**హైదరాబాద్**

జనసేన ఎంపీ లింగమనేని రమేష్ కుమారుడు సంజూష్ యాక్సిడెంట్ చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేసు నుంచి తప్పిస్తే ఎంత పెద్ద మొత్తమైనా ఇస్తామని పోలీసులతో చెప్పినట్లు తెలిసింది. మాదాపూర్ ఠాణాలో ఓ ఉన్నతాధికారి, లింగమనేని కుటుంబం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో భారీ మొత్తంలో సెటిల్‌మెంట్ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 16న హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్ వద్ద లింగమనేని సంజూష్ తన ఆస్టన్ మార్టిన్ లగ్జరీ కారులో అతివేగంగా దూసుకొచ్చి రోడ్డు దాటుతున్న లైఫ్‌స్టైల్ స్టోర్ ఉద్యోగిని భారతీ ముఖిని ఢీకొట్టడంతో ఆమె మృతి చెందిన సంగతి తెలిసిందే. పోలీసులు ఐదు రోజులపాటు ఈ రోడ్డు ప్రమాదం విషయాన్ని - మిగతా3లో



## పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు

- కీలక బిల్లు ఆమోదం కోసమేనా? తెర వెనక ఏం జరుగుతోంది?
- ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడిన ఉభయ సభలు
- పది రోజులు గడిచినా జారీ కాని ప్రొరోగ్ ఉత్తర్వులు
- మహిళా రిజర్వేషన్ అమలుకు కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు చర్చ

### ప్రభుత్వ పాఠశాలలపై

# కూటమిది అబద్ధాల ప్రచారం

- కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు
- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ
- తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ (ఖణ×ూజుం) గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో - మిగతా3లో

## మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!

- కేంద్రం హామీలపై సీజేపీ కీలక భేటీ
- కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సోమవారం సీజేపీ సమీక్ష
- ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదని ఆరోపణ



# కేసు నుంచి తప్పించండి 'ఎంతైనా ఇస్తాం'!

-మొదటిపేజీ తరువాయి

బయటికి పొక్కనివ్వకుండా గోప్యంగా ఉంచారు. ఇందులో భాగంగానే నిందితుడు సంజూష్ స్థానంలో మరొక ప్రైవేట్ డ్రైవర్‌ను పెట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే అప్పటికే ఘటనాస్థలిలో స్థానికులు ఫోన్‌లో రికార్డ్ చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఈనెల 21న మీడియాకు లీకులు ఇచ్చారు. అందుకే అతివేగం, నిర్లక్ష్యంగా కారు నడిపి రోడ్డు దాటుతున్న పాదచారి భారతీ మృతికి కారణమైన తీవ్రమైన రోడ్డు ప్రమాదంలో కూడా పోలీసులు తూతూమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. నిందితుడు సంజూష్‌ను వెంటనే అరెస్ట్ చేయకుండా, నోటీసులతో సరిపెట్టేశారు. స్టేషన్ బెయిల్ ఇచ్చి వదిలేశారు. కేవలం బీఎన్ఎస్ 106(1) కింద అనుకూల సెక్షన్ నమోదు చేశారు. కారుతో ఢీకొట్టి మరణానికి కారణమైన కేసులో మోటారు వాహన చట్టం కింద కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### పోలీసు బాస్ సీరియస్

ఆర్థిక, రాజకీయ పలుకుబడి ఉన్న లింగమనేని రమేష్ కుమారుడు కావడంతోనే సంజూష్‌పై అనుకూల సెక్షన్లు నమోదు చేశారంటూ పోలీసులపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారాన్ని రాష్ట్ర పోలీసు బాస్ సీరియస్‌గా తీసుకున్నారు. శనివారం మాదాపూర్ పీఎస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్ఓ), దర్యాప్తు అధికారి ఎస్ఐను కార్యాలయానికి పిలిపించుకొని కేసు నమోదు, దర్యాప్తు తీరు తదితరాలపై సమగ్ర వివరాలను సేకరించినట్లు తెలిసింది. కారు వేగం, తీవ్రమైన గాయాలతో భారతీ మృతి చెందిన తీరు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఎలాంటి సెక్షన్లు జోడించాలో తెలియదా? లేదా ఎవరి ఒత్తిడి, ప్రలోభాల వల్ల అనుకూల సెక్షన్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

### రెట్టింపు వేగంతో ఢీ కొట్టి..

ఇప్పటికే జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ఘటనాస్థలిని సందర్శించారు. నిందితుడు లింగమనేని సంజూష్ నడిపిన ఆస్టన్ మార్టిన్ లగ్జరీ స్పోర్ట్స్ కారు (టీజీ09 జీ0666)ను స్వాధీనం చేసుకొని వాహన తనిఖీని పూర్తి చేశారు. రోడ్డు దాటుతున్న భారతీని కారు ఎడమ వైపు బలంగా తాకడంతో ఆమెకు తల, శరీర భాగాలకు తీవ్రమైన గాయాలయ్యాయని, అలాగే కారు ఎడమ వైపు బాగా డ్యామేజ్ అయినట్లు గుర్తించారు. భారతీని ఢీకొట్టిన తర్వాత కారును పక్కన నిలిపి, ఆపేయడంతో కారు వేగం స్పీడోమీటర్‌లో నమోదు కాలేదు. అలాగే ఘటనాస్థలం




వద్ద ఎలాంటి సీసీటీవీ కెమెరాలు గానీ స్పీడో మీటర్లు గానీ లేకపోవడంతో కారు వేగాన్ని అధికారులు అంచనా వేయలేకపోయారు. అయితే మృతిరాలి తలకు, శరీర భాగాలకు తగిలిన గాయాలను బట్టి కారు 80 కిలోమీటర్ల వేగంతో ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. ఇనార్బిట్ మాల్ వంటి రద్దీగా ఉండే నగర రోడ్లపై కార్ల సగటు నిర్దేశిత వేగం 40 కి.మీ.గా ఉండాలి. కానీ, సంజూష్ హైఎండ్ స్పోర్ట్స్ కారుతో మిట్ట మధ్యాహ్నం, బిజీ రోడ్డులో రెట్టింపు వేగంతో కారు నడపడం తీవ్రమైన నేరం కిందకి వస్తుంది. కారు చెట్టు, డివైడర్ వంటి బలమైన వాటికి ఢీకొడితే కారులోని బెలూన్స్ తెరుచుకునే అవకాశం ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

### కొత్త సెక్షన్ల జోడింపు

కారు నడిపిన లింగమనేని సంజూష్ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ సమర్పించాలని పోలీసులను డీటీఓ కోరారు. సోమవారం చేతిరాతతో రాసిన సమగ్ర నివేదిక కాపీని దర్యాప్తు అధికారికి అప్పగిస్తామని సంబంధిత అధికారి 'సాక్షి'కి తెలిపారు. అనంతరం మోటారు వాహన తనిఖీ (ఎంవీఐ) నివేదిక పరిశీలన తర్వాత సంజూష్‌పై కొత్త సెక్షన్లు జోడించే అవకాశం ఉందని ఓ ఉన్నతాధికారి చెప్పారు. ఘటన తీవ్రత దృష్ట్యా బీఎన్ఎస్‌తోపాటు మోటారు వాహన చట్టం కింద కూడా కేసు నమోదు చేసే అవకాశం ఉందని చెప్పారు.

### సులువుగా బెయిల్ వచ్చేలా కేసు

నిందితుడు సంజూష్‌పై మాదాపూర్ పోలీసులు కేవలం బీఎన్ఎస్ 106 (1) సెక్షన్ కింద మాత్రమే కేసు నమోదు చేశారు. అంటే అజాగ్రత్త లేదా నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగిన సాధారణ ప్రమాదంగా దీన్ని పరిగణిస్తారు. ఇది పూర్తిగా బెయిలబుల్ నేరం. దీని కింద గరిష్టంగా ఐదేళ్లలోపు శిక్ష పడే అవకాశం ఉన్నప్పటికీ.. నిందితుడికి పోలీస్ స్టేషన్ నుంచి లేదా కోర్టుకు వెళ్లిన వెంటనే సులువుగా బెయిల్ లభిస్తుంది. అయితే హైస్పీడ్ కారును బిజీ పబ్లిక్ ఏరియాలో నడుపుతున్నప్పుడు దాని వల్ల ఎదుటివారి ప్రాణాలు పోతాయని తెలిసి కూడా నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్టు ఆధారాలు ఉంటే బీఎన్ఎస్ 105 సెక్షన్‌ను ఎఫ్ఐఆర్‌లో చేర్చాలి. ఈ సెక్షన్ కింద (మరణం సంభవించే అవకాశం ఉందని తెలిసి చేసిన చర్య అయితే..) పదేళ్ల వరకు జైలు, జరిమానా కూడా విధించే అవకాశం ఉంటుంది. మోటార్ వాహన చట్టం 184 సెక్షన్ చేర్చడం కూడా కీలకమే. ఈ సెక్షన్ ప్రకారం ప్రజలకు ప్రమాదకరంగా ఉండే వేగంతో లేదా డేంజరస్ డ్రైవింగ్‌గా పరిగణిస్తారు. కానీ ఈ సెక్షన్‌ను ఎఫ్ఐఆర్‌లో నమోదుచేయలేదు.

# లోకల్ పోల్స్ కోసం జనసేన ప్లాన్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యేలకు అత్యంత స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ఆయన, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే వర్తిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అదే ఫార్ములా ఉండబోదని తేల్చిచెప్పారు. ప్రాంతాలవారీ రాజకీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా జనసేన వ్యూహం స్వతంత్రంగా, ప్రభావశీలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు పార్టీ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా రాబోయే స్థానిక ఎన్నికల్లో అడుగులు వేయాలని పవన్ పిలుపునిచ్చారు. 2021 స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అరాచకాలను ఎదిరించి జనసేన కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డ విషయాన్ని, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చేసిన అసమాన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్త రాజకీయ బలోపేతమే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ఎన్నికల విధివిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అధినేత ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, జనసేన పోటీ చేయడానికి తగిన స్థానాలు, పట్టున్న ప్రాంతాలను గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జనసేన శ్రేణుల మనోభావాలు, స్థానిక రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కూటమి ధర్మానికి భిన్నంగా జరుగుతున్న పరిణామాలు, జనసేన శ్రేణుల అసంతృప్తిపై సమావేశంలో ఎమ్మెల్యేలు పార్టీ చీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్.. కార్యకర్తల మనోభావాలు, అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూనే, జనసేన బలం ఉన్న ప్రతిచోటా గౌరవప్రదమైన ప్రాతినిధ్యం దక్కేలా చూస్తామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన తన సత్తా చాటుతుందని పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.



జనసేన కేడర లో కొత్త జోష్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. ఈసారి రాజీ పడకూడదని నిర్ణయించుకున్నట్లు ఆయన మాటలను బట్టి తెలుస్తోంది. కూటమిలో పొత్తుకు భంగం కలగకుండా, తమకు నష్టం జరగకుండా స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదే అభిప్రాయాన్ని త్వరలో చంద్రబాబు నాయుడు ముందు కూడా ఉంచనున్నారు. శాసనసభ ఎన్నికల తరహాలో తమ పార్టీకి తక్కువ స్థానాలు ఇవ్వాలన్న ఆలోచన ఉంటే వాటిని సరిచేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించనున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. 21 స్థానాల్లో పోటీ చేయడం అనేది అప్పటి పరిస్థితుల వరకే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల వ్యూహం వర్తించదు.. జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవం కాపాడుతామని పవన్ కల్యాణ్ అనడం చర్చనీయాంశమైంది.. త్వరలోనే కమిటీలను నియమించి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కూడా పవన్ నిర్ణయించారు. జనసేన శాసనసభ పక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై లోతుగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికుల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ముందుకు తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలకు చెప్పారు. నేడు కేరళం కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లనున్నారు. నేటి నుంచి 20 రోజులపాటు కేరళంలోని ప్రకృతి వైద్య చికిత్సా కేంద్రంలో ఉండనున్న పవన్ చికిత్స చేయించుకోనున్నారు. తరచూ అనారోగ్యానికి గురవుతున్న పవన్ కల్యాణ్ 20 రోజుల పాటు వైద్య శిబిరంలో పవన్ కల్యాణ్ చికిత్సను చేయించుకోనున్నారు. కేరళం నుంచి వచ్చిన వెంటనే చంద్రబాబుతో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై చర్చించనున్నారు. జనసేనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముప్పయి శాతం స్థానాలను దక్కేలా అవసరమైతే టీడీపీ పై వత్తిడి తేవాలని కూడా నిర్ణయించుకున్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ ముఖ్యమైన సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. రాజధాని అమరావతిలో సీడ్ యాక్సెస్ ప్రారంభోత్సవానికి రాలేదు. మంత్రి వర్గ సమావేశానికి రాలేదు. అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజు హాజరై తన శాఖకు చెందిన బిల్లులు సభలో ప్రవేశ పెట్టి వెళ్లిపోయారు. టచ్ మి నాట్ గా ఉండటానికి తన అసంతృప్తి టీడీపీ నాయకత్వానికి తెలియజేయడానికేనని అంటున్నారు. మరి పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని సీట్లు సాధిస్తారన్నది చూడాల్సి ఉంది.

## శ్రావణమాసంతో పూజ వస్తువుల ధర రెట్టింపు

**విజయవాడ :** శ్రావణ మాసం వచ్చిందంటే ప్రతి ఇల్లూ కళకళలాడిపోతుంది. పూజలు, వ్రతాలతో లక్ష్మీ కళ ఉట్టిపడుతుంది. హిందువులకు శ్రావణ మాసం వచ్చిందంటే పండగ వాతావరణమే. మహిళలు తాము ముస్తాబవ్వడమే కాకుండా ఇంటిని కూడా చూడచక్కని విధంగా అలంకరిస్తారు. దాంతో ప్రతి శుభకార్యంలో తప్పక కావాల్సిన తమలపాకు ధరకు రెక్కలు వచ్చాయి. ప్రతీ తాంబూలంలోనూ తమలపాకే ముఖ్యం. తమలపాకు లేనిదే ఏ శుభకార్యం కూడా జరగదు. దాంతో తమలపాకుతో పాటు అరటిపళ్లు, కొబ్బరి కాయలు, పూల రేట్లకు రెక్కలు వచ్చాయి. రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న చింతలపూడి, మాచవరం, ములుకుదురు ప్రాంతాల్లో తమలపాకు తోటలు ఉన్నాయి. రైతు వద్ద తక్కువకే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు.. తమ కొట్లల్లో మాత్రం భారీగా అమ్మేస్తున్నారు. ఎందుకంటే పండగ సీజన్‌లో తమలపాకుకు ఉన్న డిమాండ్ అలాంటిది. రైతు వద్ద 150 ఆకుల కట్టను రూ. 16కు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు.. విడిగా ప్రజలకు మాత్రం ఒక్కొక్కటి రూపాయి చొప్పున విక్రయిస్తున్నారు. మంగళగిరి ప్రాంతంలో అయితే 30 ఆకులను రూ. 50 వరకు వసూలు చేస్తున్నారు. తమలపాకుతో పాటు కొబ్బరి కాయలు కూడా భారీగా పెరిగాయి. శ్రావణ మాసానికి ముందు కొబ్బరి కాయ సైజును బట్టి రూ. 15 నుంచి రూ. 35 మధ్య అమ్మేవారు. ప్రస్తుతం మీడియం సైజు కాయ ధరే రూ. 50 ఉంది. అరటి పళ్లు కూడా గతంలో డజను రూ. 40 నుంచి రూ. 60 వరకు అమ్మేవారు. ఇప్పుడు అదే అరటి కాయ ప్రాంతాన్ని బట్టి పెరిగిపోయింది. యావరేజ్‌గా రూ. 80 నుంచి రూ. 100 వరకు అమ్మేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల్లో పూలకు మంచి డిమాండ్ పెరిగింది. వర్షాలు సరిగా లేకపోవడంతో కాల్వల కింద, బోర్ల కింద పండిస్తూ భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. గతంలో రూ. 200 లోపే ఉండే చిట్టి గులాబీలు ఇప్పుడు రూ. 350 నుంచి రూ. 400 వరకు అమ్ముతున్నారు. చామంతులు రూ. 150 ఉంటే ఇప్పుడు రూ. 350 పెరిగింది. బంతి పూలు కిలో రూ. 30 ఉంటే రూ. 70కి పెరిగాయి.

## విశాఖ వేదికగా 'బ్రిక్స్' క్రీడా తీర్మానం..

-మొదటిపేజీ తరువాయి

మాండవీయ వివరించారు. క్రీడా వస్తువుల తయారీని బలోపేతం చేయడానికి భారత్ చేస్తున్న కృషిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా, గ్రో విత్ ఇండియా" నినాదంతో ప్రపంచ తయారీదారులు, టెక్నాలజీ కంపెనీలు, పెట్టుబడిదారులను భారత్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భారత్ మూడు కీలక కార్యక్రమాలను ప్రతిపాదించగా, వాటికి సభ్య దేశాల నుంచి విస్తృత మద్దతు లభించింది.

1. వర్కింగ్ గ్రూప్: క్రీడా విజ్ఞానం, అథ్లెట్ల ప్రదర్శన, పాలన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఆవిష్కరణలలో సహకారాన్ని పెంచేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నారు.
2. క్రీడా వస్తువుల తయారీ సదస్సు: క్రీడా వస్తువుల తయారీ, టెక్నాలజీ, వాణిజ్యం వంటి అంశాలపై 2026 నవంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తొలి సదస్సు నిర్వహించాలని ప్రతిపాదించారు.
3. సాంప్రదాయ క్రీడల ప్రదర్శన: బ్రిక్స్ దేశాల సాంప్రదాయ, దేశీయ క్రీడలను ప్రదర్శించేందుకు అక్టోబర్ 12, 13 తేదీల్లో అహ్మదాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం జరపాలని నిర్ణయించారు.

అంతకుముందు, మంత్రులు, ప్రతినిధులు విశాఖలో జరిగిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల బ్రిక్స్ దేశాల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబించింది. భారత్ అధ్యక్షతన క్రీడారంగంలో సాధించిన పురోగతిని సభ్య దేశాలు స్వాగతించాయి.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. 'మనబడి నాడు-నేడు' కింద రూ. 8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ లిక్కర్ రవాణా స్కాం

## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

సర్వోన్నత న్యాయస్థానం, ఈ స్కామ్ విలువ రూ. 350 కోట్లకు పైగా ఉందని వ్యాఖ్యానిస్తూ, కస్టోడియల్ విచారణ అవసరమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఈడీ అధికారులు కారుమూరిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

### ఏమిటీ మద్యం స్కామ్?

గత ప్రభుత్వ హయాంలో ఏపీలో మద్యం రవాణా టెండర్ల ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగాయన్నది ప్రధాన ఆరోపణ. టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్స్ వంటి సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారని ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. మార్కెట్ రేట్ల కన్నా ఎక్కువ ధరకు కాంట్రాక్టులు కట్టబెట్టడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ కొనసాగిస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో రాజ్ కెసిరెడ్డి, అప్పటి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి కీలకపాత్ర పోషించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఈ సిండికేట్‌లో మాజీ మంత్రి కారుమూరి, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌కు కూడా వాటా ఉందని, వారి కుటుంబానికి సుమారు రూ. 10 కోట్లకు పైగా ముడుపులు అందినట్లు దర్యాప్తు సంస్థ అనుమానిస్తోంది. ఈ కేసులో భాగంగా జూన్ నెలలో ఈడీ విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. మొదట రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలను అరెస్ట్ చేసింది. అనంతరం కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకుంది. ఇప్పుడు మాజీ మంత్రి కారుమూరిని కూడా అరెస్ట్ చేయడంతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం కానుంది.

## తిరుమల అడవుల్లో రోబోట్ నిఘా

**తిరుపతి :** తిరుమల కొండల్లో భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తూ టీటీడీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలను ముందుగానే గుర్తించి, ప్రమాదం ఏర్పడే అవకాశాలను తగ్గించేందుకు ఆధునిక రోబోట్‌ను ఉపయోగించే అవకాశాలను పరిశీలిస్తోంది. ముఖ్యంగా మనుషులు వెళ్లడం కష్టంగా ఉండే ప్రాంతాల్లో ఈ పరికరం ద్వారా నిఘా పెట్టడం వల్ల అటవీ, భద్రతా సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి పద్మావతి అతిథిగృహం వద్ద రోబోట్ డాగ్ పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి దాని సామర్థ్యాలను తెలుసుకున్నారు. అడవుల్లో చిరుతలు, ఇతర జంతువుల సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దీనిని ఎలా వినియోగించవచ్చనే అంశంపై వివరాలు సేకరించారు. భక్తులు ప్రయాణించే మార్గాలకు సమీపంలో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఇది ఎంతవరకు సహాయపడుతుందనే దానిపై కూడా చర్చించారు. ఈ నాలుగు కాళ్ల రోబోట్‌లో అనేక ఆధునిక పరికరాలు ఉన్నాయి. సాధారణ కెమెరాతో పాటు థర్మల్ ఇమేజింగ్ కెమెరా, 360 డిగ్రీల లైడార్, వివిధ రకాల సెన్సార్లు ఇందులో అమర్చారు. కృత్రిమ మేధ సాంకేతికతను కూడా ఉపయోగిస్తున్నారు. దీంతో వెలుతురు తక్కువగా ఉన్న సమయంలోనూ పరిసరాలను పరిశీలించే అవకాశం ఉంటుంది. పొగమంచు లేదా చీకటి వంటి పరిస్థితుల్లో కూడా కదులుతున్న జీవులు, మనుషులు, వాహనాలను గుర్తించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. రోబోట్ సేకరించే సమాచారాన్ని కృత్రిమ మేధ ద్వారా విశ్లేషించి వివిధ వస్తువులు, జీవులను ప్రత్యేకంగా గుర్తించేలా రూపొందించారు. ఉదాహరణకు పెద్ద జంతువు కనిపిస్తే దాన్ని మనిషి లేదా వాహనంతో కలిపి చూడకుండా ప్రత్యేకంగా గుర్తించే సామర్థ్యం ఉంటుంది. ప్రమాదకరమైన ప్రాంతంలో వన్యప్రాణి కదలిక గుర్తించినప్పుడు దాని స్థానాన్ని ఆధారంగా చేసుకుని సంబంధిత సిబ్బందికి హెచ్చరికలు పంపే విధానాన్ని కూడా పరిశీలిస్తున్నారు. అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే కాలిబాటకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో ఈ సాంకేతికత ప్రత్యేకంగా ఉపయోగపడే అవకాశం ఉంది. ఈ మార్గంలో భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో వన్యప్రాణుల సంచారంపై ముందస్తు సమాచారం ఉంటే అప్రమత్త చర్యలు తీసుకోవచ్చు. అవసరమైతే భక్తులను సురక్షిత ప్రాంతాలకు మళ్లించడం, గస్తీ బృందాలను వెంటనే పంపడం వంటి చర్యలకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా రోబోట్ ద్వారా లభించే వీడియోలు, థర్మల్ దృశ్యాలు, ఇతర సమాచారాన్ని భద్రపరచి విశ్లేషిస్తే వన్యప్రాణులు ఏ ప్రాంతాల్లో, ఏ సమయాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయో తెలుసుకోవచ్చు. ఈ వివరాల ఆధారంగా అటవీ, విజిలెన్స్, భద్రతా విభాగాలు తమ గస్తీని మరింత సమర్థంగా నిర్వహించగలవు. భక్తుల రక్షణతో పాటు సిబ్బంది ప్రాణాలకు ప్రమాదం తగ్గించడం కూడా ఈ విధానం ద్వారా సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. తిరుమల వంటి సున్నితమైన అటవీ ప్రాంతంలో సంప్రదాయ నిఘాకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా టీటీడీ ముందడుగు వేస్తోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి రోబోటిక్ నిఘా వ్యవస్థలను వినియోగించే అవకాశం ఉంది.

# అంకాలమ్మ కరుణించి కాపాడమ్మా


## - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 23

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి శ్రావణమాసం ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతా లక్ష్మణ సమేత ఆంజనేయ స్వాముల విగ్రహ ప్రతిష్ట ప్రజలందరికీ ఆహ్వానం అందించిన ఆలయ కమిటీ



సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 23

సింహాద్రిపురం గ్రామ పరిధిలో మూడు రోజులు పాటు నిర్వహించే శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ప్రజలందరూ తరలిరావాలని ఆలయ కమిటీ ఆహ్వానం పలికారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో 24వ తేదీ సోమవారం ప్రధాన కలశ స్థాపన రక్షాబంధనం వేద పారాయణం మహా మంగళహారతి అదే విధంగా 25వ తేదీ మంగళవారం మహాగణపతి మహా మంగళహారతి 26 బుధవారం విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట శిఖర కలశ ప్రతిష్ట మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగాలు అనంతరం సమస్త భక్తజనానికి అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా సాయంకాల సమయాన గ్రామోత్సవం తదితర కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వాముల కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు.

# ఆర్కే వ్యాలీలో స్వచ్ఛతా కార్యక్రమం

## - ఎన్ఎస్ఎస్ యూనిట్--1, సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం




వేంపల్లె ఆగస్టు 23 (కదిలించే వార్త):

ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్--1, సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగ భవనం ఎదురుగా, పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్, ఏఓ డాక్టర్ పి. రవి కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. దీప్తి, అకడమిక్స్ డీన్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్--1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. రమేష్ కైలాస్, సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని, క్యాంపస్‌తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు చురుగ్గా భాగస్వాములు కావాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్--1 వాలంటీర్లు, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవస్థను గౌరవించడమే నిజమైన నాయకత్వం:


## -కొండా సుబ్బయ్య




కడప: ఆగస్టు 23 కదిలించే వార్త

ఒక వ్యక్తి ఎదగడానికి కారణమైన వ్యవస్థను గౌరవించడం, తనను తీర్చిదిద్దిన సంస్థను కాపాడుకోవడం నిజమైన నాయకత్వానికి నిదర్శనమని కడప నగర టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక వ్యవస్థ ద్వారా గుర్తింపు, పదవి, స్థానం సంపాదించుకున్న తర్వాత "ఇక్కడ అంతా నా వల్లే ఉంది.. నేను లేకపోతే ఈ వ్యవస్థే లేదు" అని భావించడం అహంకారానికి నిదర్శనమన్నారు. వ్యక్తులు వస్తారు.. వెళ్తారు, పదవులు మారుతాయి.. కానీ వ్యవస్థ మాత్రం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.తమను ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన వ్యవస్థను వ్యక్తిగత ఆస్తిగా భావించడం సరికాదని, అదే వ్యవస్థ భవిష్యత్తులో వారి అసలు స్థాయిని గుర్తు చేస్తుందని అన్నారు. వ్యవస్థను ఉపయోగించుకుని ఎదగడం మాత్రమే గొప్ప విషయం కాదని, తమను ఎదిగించిన వ్యవస్థను కాపాడుతూ, తమ తర్వాత వచ్చే వారికి కూడా అవకాశాలు కల్పించి దారి చూపడమే నిజమైన నాయకత్వమని కొండా సుబ్బయ్య పేర్కొన్నారు."వ్యవస్థ వల్ల ఎదిగినవాడు.. వ్యవస్థే తన వల్ల ఉందని భావించిన రోజే తన పతనానికి కౌంట్‌డౌన్ మొదలవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

# వివిధ వివాహ వేడుకలలో జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డి





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 23

పులివెందుల నియోజక వర్గంలో వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులకు పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లత రెడ్డి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని పలు వివాహ వేదికలలో జరిగినటువంటి వివాహ వేడుకలకు అతిథుల ఆతిథ్యం మేరకు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి పులివెందుల జడ్పిటిసి లతా రెడ్డి హాజరై వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి వ్యక్తిగత కార్యదర్శి నాగార్జున రెడ్డి, వేముల శివరాం టిడిపి శ్రేణులు మరియు వధూవరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన భూమి రెడ్డి ఉమాదేవి

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 23

పులివెందుల పట్టణంలోని ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ లో ఆదివారం, జరిగినటువంటి వివాహ వేడుకలకు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి హాజరై వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. పులివెందుల పట్టణం ఎస్ సి ఎస్ ఆర్ పంక్షన్ హాల్ నందు జరిగిన పులివెందుల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వసుంధరమ్మ మరియు డాక్టర్ రఘునాథ రెడ్డి దంపతుల రెండవ కుమారుడి  వివాహానికి హాజరై నూతన వదూవరులు కార్తీక్ చరణ్ రెడ్డి మరియు దేవిశ్రీ లకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డి.అగ్రహారం ఎస్టీ కాలనీలో నూతన శ్రీరామాలయ నిర్మాణానికి భూమిపూజ

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 23

బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీ డి.అగ్రహారం ఎస్టీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీరామాలయానికి ఆదివారం వైభవంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కేటాయించిన ?40 లక్షల నిధులతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు.కాలనీవాసుల చిరకాల ఆకాంక్ష అయిన శ్రీరామాలయ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ చూపిన మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ కు గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, టీటీడీ మరియు ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవను పలువురు కొనియాడారు.ఈ భూమిపూజ కార్యక్రమంలో కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు శ్రీ కానాల మల్లికార్జున రెడ్డి పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణాన్ని ముందుండి పూర్తి చేసేందుకు కృషి చేయడంతో పాటు, గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఆయనకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.అలాగే గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్న మండల టీడీపీ అధ్యక్షులు శ్రీ చెన్నుపల్లి సుబ్బారెడ్డి కి కూడా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీవాసులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డి. అగ్రహారం ST కాలనీలో 'కూటమి' ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 23

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ బూత్ నెంబర్ 231 డి. అగ్రహారం గా కాలనీలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి పాల్గొని, ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నడిపించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంఛార్జ్ రామచంద్ర, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గుజ్జు రామాంజనేయులు, కొరిగం నాగయ్య, పుటాల శివ యాదవ్, జగన్ రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి పల్లెకు ఆధునిక వైద్యం

## - గ్రామీణ ఆరోగ్య రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట

## - గాలి హరిప్రసాద్

వేంపల్లె ఆగస్టు 23 (కదిలించే వార్త): గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆరోగ్య రంగంలో విస్తృతంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో శిథిలావస్థకు చేరిన 140 ఆరోగ్య కేంద్రాల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టగా, ఇప్పటికే 118 భవనాల నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మరో 22 భవనాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా కొత్తగా మంజూరైన 88 పీహెచ్‌సీలలో 13 భవనాల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. గ్రామీణ ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు సైతం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా ప్రతి



పల్లెకు ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తోందని గాలి హరిప్రసాద్ తెలిపారు.ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవికుమార్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో మహిళా వభద్రతపై విస్తృత అవగాహన

**-శక్తి యాప్, డయల్ 112, సైబర్ నేరాలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, గృహహింసపై చైతన్యం**



వేంపల్లె, ఆగస్టు 23 (కదిలించే వార్త):

మహిళలు, బాలికల భద్రతతో పాటు నేరాల నివారణపై వేంపల్లి పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాల ఆడిటోరియంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఏపీఎం, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.వేంపల్లి సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నారాయణ, వివేకానంద, శ్లోక తదితర పాఠశాలల విద్యార్థినులు పాల్గొన్నారు. మహిళలు, బాలికల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరాల నియంత్రణకు అందుబాటులో ఉన్న పోలీసు సేవలపై అధికారులు అవగాహన కల్పించారు.మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న శక్తి యాప్ ప్రాధాన్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 ద్వారా పోలీసుల సహాయం ఎలా పొందాలో విద్యార్థినులకు తెలియజేశారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సీఐ నరసింహులు సూచించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, 'నో టు డ్రగ్స్' సందేశాన్ని ప్రతి విద్యార్థి ఆచరించాలని పోలీసులు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావాన్ని వివరించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు వంటి సమాచారాన్ని వెల్లడించవద్దని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.రోడ్డు భద్రతపై కూడా అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండటం, హెల్మెట్ ధరించడం వంటి భద్రతా చర్యల ప్రాధాన్యతను వివరించారు.బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, వ్యక్తిగత నష్టాలను వివరించారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళలపై గృహహింసకు సంబంధించిన



చట్టపరమైన రక్షణ, బాధితులు పోలీసులను ఎలా ఆశ్రయించాలనే అంశాలపై కూడా అవగాహన కల్పించారు.సీఐ టి. నరసింహులు మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమ భద్రత పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా మౌనం వహించకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. విద్యార్థినులు పరిసర పరిస్థితులను గమనిస్తూ జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.ఎస్ఐ ఈ. తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందాలని, విద్యార్థినులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండాలని సూచించారు.ఏపీఎం ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళా భద్రత అనేది మహిళల ఒక్కరి బాధ్యత కాదని, కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం మొత్తం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. బాలికలకు చిన్న వయస్సు నుంచే భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా కానిస్టేబుల్ వి. విష్ణుప్రియ శక్తి యాప్ వినియోగం, మహిళల భద్రతలో దాని ఉపయోగం, అత్యవసర పరిస్థితుల్లో ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలను విద్యార్థులకు వివరించారు.చైతన్య హైస్కూల్ చైర్మన్ బి. చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ధైర్యం, ఆత్మవిశ్వాసం, అప్రమత్తత, స్వీయ రక్షణపై అవగాహన అవసరమని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఏపీఎం, మహిళలు, పాఠశాలల విద్యార్థినులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు మహిళా భద్రత, బాలికల రక్షణ, మహిళలకు గౌరవం, అన్యాయం జరిగినప్పుడు ధైర్యంగా స్పందించాల్సిన అవసరంపై తమ అభిప్రాయాలను ప్రసంగాల రూపంలో వెల్లడించారు.మహిళలు, చిన్నారుల భద్రత, నేరాల నివారణపై పలు కీలక అంశాలను వివరించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం, బాధ్యత, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా విజయవంతంగా సాగింది.



# బ్రహ్మంగారిమఠంలో జగన్మాత ఈశ్వరీదేవి ఆలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం

**- వేరొక చోటికి విగ్రహాల తరలింపు**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 23

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి మనుమరాలు శ్రీ జగన్మాత ఈశ్వరీదేవి ఆలయ జీర్ణోద్ధరణ (పునర్నిర్మాణ) పనులు ఆదివారం వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా శుభ ముహూర్తాన ఆలయంలోని విగ్రహాలను శాస్త్రోక్తంగా పూజలు చేసి, ప్రాంగణంలోని మరొక చోటికి (తాత్కాలిక బాలాలయానికి) తరలించారు.

ఈ సందర్భంగా కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి, సోమిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్ చైర్మన్ ఎల్లటూరు సాంబశివరెడ్డి, పూజ శివ యాదవ్, తదితరులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### రూ.3 కోట్లతో నూతన ఆలయ జీర్ణోద్ధరణ

గత కొంతకాలంగా వర్షాలు కురుస్తున్నప్పుడు పాత ఆలయ పైకప్పు నుంచి నీరు కారుతుండటంతో, పాత కట్టడాన్ని తొలగించి రూ.3 కోట్ల వ్యయంతో నూతన ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేయడానికి నిర్ణయించారు. గతంలో ఈ ఆలయాభివృద్ధికి కానాల మల్లికార్జున రెడ్డి రూ.10 లక్షల విరాళం అందజేయగా, తదనంతరం మరికొందరు దాతలు కూడా ముందుకు వచ్చారు. ఈ సమస్యను స్థానిక నాయకులు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో ఆయన నూతన ఆలయ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించారు.

### తాత్కాలిక స్థానంలోనే అమ్మవారి దర్శనం

పాత గుడిని తొలగించి నూతన మందిరం

నిర్మించేంత వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రస్తుతం తరలించిన తాత్కాలిక స్థానంలోనే అమ్మవారి దర్శనాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు. అలాగే నాయకులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. త్వరలోనే పాత భవనాన్ని తొలగించి నూతన మందిర నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**-ప్రసూతి సాయం రూ.40 వేలకు పెంచాలి.. సహజ మరణ పరిహారం 1రూ.లక్షకు పెంచాలి**

**- ప్రమాద బీమా, అంగవైకల్య పథకాలు, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు పునరుద్ధరింఎచాలి**

**-ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు నిధులు విడుదల చేయాలి**

**-ఏఐటీయూసీ**




వేంపల్లె ఆగస్టు 23 (కదిలించే వార్త):

భవన నిర్మాణ కార్మికులకు గతంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరించి, పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసీ బాదుల్లా, అధ్యక్షులు జీ. వేణుగోపాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గత ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు నిధులు విడుదల చేసి కార్మికులకు వెంటనే చెల్లించాలని కోరారు.ఆదివారం వేంపల్లిలోని ఎస్టీయూ కార్యాలయంలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు బళ్లారి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ క్లెయిమ్‌లపై విస్తృతంగా చర్చించారు.భవన నిర్మాణ కార్మికులకు గతంలో అమలులో ఉన్న తొమ్మిది సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. 2020కు ముందు ఉన్న గుర్తింపు కార్డులను రెన్యూవల్ చేసి, 2019 నుంచి సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కడప జిల్లాలో 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి, అర్హులైన కార్మికులకు నిధులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో బకాయి రుసుము చెల్లించిన కార్మికులు సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులని పేర్కొన్న 298 జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు నిలిపివేసే నాటికి అమలులో ఉన్న ప్రమాద బీమా, తాత్కాలిక అంగవైకల్యం/హాస్పిటలైజేషన్, శాశ్వత అంగవైకల్యం, కార్మికుల పిల్లల విద్యకు స్కాలర్‌షిప్ వంటి పథకాలను తిరిగి అమలు చేయాలని కోరారు.ప్రసూతి సాయాన్ని ప్రస్తుతం ఉన్న రూ.20 వేల నుంచి రూ.40 వేలకు పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. సహజ మరణానికి అందిస్తున్న రూ.60 వేల పరిహారాన్ని రూ.లక్షకు పెంచాలని కోరారు.కార్మికుని కుమార్తె వివాహానికి సంబంధించి ప్రభుత్వం చేసిన ప్రకటనల్లో రూ.40 వేలు అని పేర్కొని, ఆదేశాల్లో మాత్రం రూ.20 వేలుగా ఉండటంపై నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రకటనలకు అనుగుణంగా వివాహ బహుమతిగా రూ.40 వేలు చెల్లించేలా కార్మిక శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమాతో పాటు శాశ్వత, తాత్కాలిక అంగవైకల్యానికి ఆర్థిక సహాయం, వైద్య ఖర్చుల భర్తీ, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలని కోరారు.సంక్షేమ పథకాలు పొందేందుకు కార్మిక శాఖ అధికారులు స్థానిక కార్యాలయాల్లో నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన హామీలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసుబు, ఉపాధ్యక్షులు బాలాజీ, నాయకులు ఈశ్వరయ్య, నాగేశ్వరరావు, హనుమంతు, చలపతి, వెంకటరమణ, చంద్రగుప్త, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# 18వ డివిజన్లో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం

**- ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి**



కడప ఆగస్టు 23 కదిలించే వార్త

కడప నగరంలోని 18వ డివిజన్లో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆదివారం ఆవుల నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రంలో పాల్గొని ప్రజల యొక్క అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే చైతన్య రెడ్డి వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి వీలుకానివి త్వరలోనే నెరవేరుస్తామని ప్రజలకు చెప్పారు. అధికారులను ఉద్దేశిస్తూ ప్రజల సమస్యలు తెస్తే వారికి తగ్గ సూచనలు సలహాలు ఇచ్చి సమస్య ఏ విధంగా పరిష్కారం అవుతుందో తెలియ చెప్పాలని చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి విశ్వనాధపురం లో రైల్వే బ్రిడ్జి పెండింగ్లో ఉందని వాటిని రెండు నెలల్లోనే ప్రారంభిస్తామని తెలిపారు. కార్పొరేషన్ వారు రైల్వే బ్రిడ్జికి కావాల్సిన డబ్బులు ఇస్తామని చెప్పి తర్వాత ఇవ్వలేమని చెప్పడం వలన పనులు ఆలస్యం అయ్యాయని తెలిపారు. తర్వాత కూటమి ప్రభుత్వం స్పెషల్ కలెక్టర్ ద్వారా పనులన్నిటిని కొరకు పర్మిషన్లు తెచ్చామని ఆర్డిఓ అకౌంట్లో డబ్బులు పడే దానికి ప్రయత్నం జరిగిందని తెలిపారు. బాధ్యులకు నష్టపరిహారం వెంటనే వారి అకౌంట్లో డబ్బులు వేసి పనులు ప్రారంభిస్తామని ఆ పనులకు ప్రజల సహకారం అందించాలని తెలిపారు. చిన్న చిన్న సమస్యలు తప్ప ప్రజలు కూటమి ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం మోహన్, కృష్ణారెడ్డి, రామసుబ్బయ్య, సాయికుమార్, ప్రసాద్, పవన్ కుమార్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**-17 గ్రామ పంచాయతీలకు 202 పోలింగ్ కేంద్రాలు.. 162 వార్డులు**

**-ప్రజల సౌకర్యార్థం బొగ్గవంక ఎంపీ స్కూల్‌లో కొత్త కేంద్రానికి ప్రతిపాదన**

**-ఎంపీడీవో కులాయమ్మ**



వేంపల్లె ఆగస్టు 23 (కదిలించే వార్త):

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీవో కులాయమ్మ తెలిపారు. ఆమె ముసాయిదా పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించారు.మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో 162 వార్డులకు మొత్తం 202 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించినట్లు ఎంపీడీవో తెలిపారు. గతంలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను సాధ్యమైనంత వరకు యథాతథంగా కొనసాగిస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల



జాబితాను అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించినట్లు తెలిపారు.టౌన్ పరిధిలోని 20 వార్డులకు 60 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కులాయమ్మ పేర్కొన్నారు. ప్రతి వార్డుకు సగటున మూడు పోలింగ్ కేంద్రాలు ఉండేలా ముసాయిదా జాబితాను రూపొందించినట్లు తెలిపారు.గిడ్డంవారిపల్లె పరిధిలోని గుట్టపైన ఉన్న బొగ్గవంక ఎంపీ స్కూల్‌లో నూతన పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఎంపీడీవో కులాయమ్మ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రం సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని, స్థానికుల విజ్ఞప్తి మేరకు వారి సౌకర్యార్థం కొత్త పోలింగ్ కేంద్రాన్ని ప్రతిపాదించినట్లు వివరించారు.ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాపై ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర సంబంధిత వర్గాల నుంచి ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కులాయమ్మ సూచించారు. అందిన అభ్యంతరాలు, సూచనలను నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు.

# ప్రజలందరి సహకారంతోనే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచగలం. కమిషనర్ ఎం. జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 23 ఆగస్టు

తిరుపతిలో ప్రజలందరి సహకారంతోనే పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని పరిశుభ్ర, స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దగలమని, ఇందుకోసం అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను, నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి ప్రజలను కలిసి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. తారక రామ స్టేడియం లో, వెటర్నరీ యూనివర్సిటీ లో వాకర్స్ ను కలిసి నగరంలోని సమస్యలు, పరిష్కార మార్గాలపై మాట్లాడారు. రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ లను పరిశీలించి మరింత మెరుగ్గా పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పి.పి.చావడి, చెన్నారెడ్డి కాలనీలో నుండి వచ్చిన పిర్యాదులను పరిశీలించి పిర్యాదుదారులతో మాట్లాడారు. మీ అందరూ సహకరిస్తేనే నగరం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. కాలువల్లో చెత్త వేయడం, రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం మానుకోవాలని తెలిపారు. మీ ఇంటి వద్దకు వచ్చే మాకు సిబ్బందికి వేరు చేసిన చెత్త ఇవ్వాలని తెలిపారు. మన ఇంటితో పాటు నగరాన్ని శుభ్రంగా ఉంచుకునేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తదితరులు ఉన్నారు.



# సెంట్రల్ యూనివర్సిటీ ఇన్‌చార్జి ఉపకులపతిగా ఆచార్య సి. షీలా రెడ్డి



అనంతపురం, జేఎన్టీయూ, కదిలించే వార్త, ఆగస్టు 23 :

జేఎన్టీయూ ఆగస్టు 22 (ఆంధ్రప్రభ) సెంట్రల్ యూనివర్సిటీ ఇన్చార్జి ఉపకులపతిగా ప్రొఫెసర్ షీలా రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సీనియర్ ఆచార్యులు, ఆచార్య సి. షీలా రెడ్డి, ప్రస్తుత ఉపకులపతి ఆచార్య ఎస్.ఏ. కోరి పదవీకాలం ఆగస్టు 20వ తేదీన పూర్తయిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురము ఇన్‌చార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించారు.ఆచార్య సి. షీలా రెడ్డి ప్ర ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యా వ్యవహారాల డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో చేరకముందు ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రతిష్ఠాత్మక శ్రీ వేంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ప్రిన్సిపాల్‌గా ఆమె అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా, 2023 గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) కళాశాల ట్రస్ట్ ఆమెకు ఉత్తమ ఉద్యోగి పతకాన్ని ప్రదానం చేసింది.ఆచార్య షీలా రెడ్డి తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. అనంతరం న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సామాజిక న్యాయానికి సంబంధించిన డాక్టర్ అంబేద్కర్ పీఠం చైర్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక శిక్షణా కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణలో ఆమె భాగస్వామ్యమయ్యారు.భారత ప్రభుత్వంలోని అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసులు, రక్షణ సర్వీసులకు చెందిన సీనియర్ అధికారుల కోసం నిర్వహించే పది నెలల ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన లి'అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్'లిను ఆమె మూడుసార్లు విజయవంతంగా సమన్వయం చేశారు.జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ పాట్స్‌డామ్‌కు చెందిన పాట్స్‌డామ్ సెంటర్ ఫర్ పాలసీ మేనేజ్‌మెంట్, సహకారాన్ని ఆచార్య షీలా రెడ్డి సులభతరం చేశారు. ఈ సహకారంతో 2013--15 మధ్య ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన డీన్లు, ఆచార్యులు, నిపుణుల కోసం మూడు వింటర్ స్కూళ్ల నిర్వహణకు ఆమె కృషి చేశారు.ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ సభ్యురాలిగా కూడా పనిచేశారు. ఆచార్య షీలా రెడ్డి ఆరు పుస్తకాలను రచించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పత్రికల్లో విస్తృతంగా పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు. ఫోటో: ప్రొఫెసర్ షీలా రెడ్డి

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్నా

## 24న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయండి



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 :దశాబ్దాలకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహం ముందు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఫైట్ ఫర్ రైట్స్ ఆధ్వర్యంలో ఈనెల 24న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పోస్టర్లు ను సాకే హరి విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లా నలమూలాల నుండి వివిధ రకాల సమస్యలతో కార్యాలయాలు చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.పీజీఆర్ఎస్ లో సమస్యలు పరిష్కారం అవుతాయని గంపెడు ఆశతో ప్రతి వారం వందలాదిమంది అర్జీదారులు వచ్చి జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుల పట్ల అధికారుల నిర్లక్ష్యం బహిరంగంగా కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో ప్రజల మధ్య గొడవలు గందరగోళాలు సృష్టిస్తూ అనేక ఇబ్బందులకు గురి చేయడం ఏమిటన్నారు. అధికారులు మారుతున్నారే తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నట్లు తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపకులు కే పి రాజు, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు, ఎమ్మార్పీఎస్ నాయకులు చెయ్యేడు నారాయణ స్వామి, రామక్రిష్ణ,జేఏసీ నాయకులు ఈశ్వరయ్య,బాబు,గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే , మాజీ ఆలయ చైర్మన్



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 :

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం ఎర్రగుంటపల్లె లోని బాణా సూర్యనారాయణ రెడ్డి కుమారుని వివాహ ఆహ్వానం మేరకు ఆంధ్ర నాంచారమ్మ కళ్యాణమండపం లో నవీన్ రెడ్డి, కల్పన వివాహ కి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి, వారితోపాటు పేరం ప్రతాపరెడ్డి, నిట్టూరు సత్యనారాయణ రెడ్డి, వీరన్న, పెద్దిరెడ్డి, ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కోడేగంటి నబి రసూల్,

# డోర్ టూ డోర్ లో టాప్ ప్లేస్ లో అనంతపురం అర్బన్

**-ఎమ్మెల్యే దగ్గుపాటిని అభినందించిన జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి**

**-జిల్లా పార్టీ కార్యాలయంలో కోఆర్డినేటర్ ను కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో అనంతపురం అర్బన్ టాప్ ప్లేస్ లో నిలవడంపై జోనల్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఉమ్మడి అనంతపురం టిడిపి జోనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఏడీసీసీ చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి పలు అంశాల గురించి చర్చించారు. ఇందులో అనంతపురం నియోజకవర్గం గురించి కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల పాలనను ఇంటింటికి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం పార్లమెంట్ పరిధిలో మొదటి స్థానంలో నిలిచింది. ఇప్పటికే 83శాతం పూర్తి చేయడంపై ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా అభినందించారు. మంచి టీం వర్క్ తో పని చేస్తున్నారన్నారు. రానున్న వారం రోజుల్లో వందశాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యకర్త నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జి వరకు ప్రతి ఒక్కరూ కష్టపడం వలనే ఇది సాధ్యమైందని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవిని నాయకులు ఘనంగా సత్కరించారు. బీసీ మహిళ చట్టసభలకు వెళ్లేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..




# అనంతలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రెస్‌మీట్

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 :

పాయింట్స్ :

ఎల్‌నినో ప్రభావం ఆగస్టుకు తగ్గిపోతుందని అంతా అనుకున్నారు. కానీ ఇది సూపర్ ఎల్‌నినో అని, ఏడాది అంతా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ప్రభుత్వం ఎల్‌నినోపై ప్రచారం చేయడమే గానీ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో విఫలమైంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగు, సాగునీటితో పాటు పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉండనుంది. గత ఖరీఫ్‌లో కూడా పంటల సాగు తగ్గిపోవడంతో ప్రస్తుతం పశుగ్రాసానికి ఇబ్బందులు వస్తున్నాయి. ఏ గ్రామంలోనూ గడ్డివాములు కనిపించని పరిస్థితి వచ్చింది. ఇప్పటికే మార్కెట్ యార్డులకు పశుసంపద తరలిపోతోంది.

దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే జిల్లాల్లో మనది రెండోది. గతంలో ఈ ప్రాంతంలో డొక్కల కరువు వచ్చింది. మళ్లీ అలాంటి పరిస్థితులు వచ్చేలా ఉంది.

ఈ ఖరీఫ్ సీజన్‌లో అనంతపురం జిల్లాలో 45 శాతం లోటు వర్షపాతం, శ్రీసత్యసాయి జిల్లాలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అనంతపురం జిల్లాలో 55 శాతం, సత్యసాయి జిల్లాలో 45 శాతం మాత్రమే పంటలు సాగులోకి వచ్చాయి.

ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు కూడా వాడుముఖం పడుతున్నాయి. కొన్ని చోట్ల ఎండిపోతున్నాయి.

తుంగభద్ర డ్యాం నుంచి జిల్లాకు 27 టీఎంసీలు రావాల్సి ఉంటే ఈ ఏడాది 16 టీఎంసీలు మాత్రమే అని చెబుతున్నారు. శ్రీశైలంలో ప్రస్తుతం 167 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. పరిస్థితి ఆశాజనకంగా ఉన్నా రాయలసీమకు తగినన్ని నీళ్లు తీసుకురావడంలో విఫలం అవుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ రాయలసీమ, కోస్తాకు ఆయువుపట్టు. ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలి. కానీ రాయలసీమను గాలికి వదిలేస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్యేలంతా అధికార పార్టీ వాళ్లే. ఎవరూ నీటి సమస్య, పంటల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. తుంగభద్ర నుంచి 16 టీఎంసీలు, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా 4 టీఎంసీలు వస్తాయని చెబుతున్నారు. హంద్రీనీవాకు ఏడాదిలో 3800 కోట్లు ఖర్చు చేశాం.. 3850 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచాం అని ప్రభుత్వం చెబుతున్నా పరిస్థితి అలా లేదు. కేవలం 2800--3000 క్యూసెక్కులకే వస్తున్నాయి. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం 40 వేల క్యూసెక్కులకు ఉన్నా కేవలం 7000 క్యూసెక్కులే వదులుతున్నారు. రాయలసీమ పరిస్థితి ఇలా ఉంటే తెలంగాణ మాత్రం నీటిని తరలించుకుపోతోంది. శ్రీశైలంలో ఇలాగే పరిస్థితి కొనసాగితే మరో పది రోజుల్లో నీళ్లు ఖాళీ అవుతాయి. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా పోలవరం కుడి కాలువలోకి పంపి.. ఆ నీటిని కృష్ణా డెల్టాకు, ఆ తర్వాత ప్రకారం బ్యారేజీకి పంపుతాం.. తద్వారా కృష్ణా జలాలను రాయలసీమకు పంపుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా 27 టీఎంసీలను డ్రా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీశైలం నుంచి మళ్లీ కృష్ణా జలాలను అక్కడికి తీసుకెళ్తే రాయలసీమ పరిస్థితి ఏంటి? అనంతపురం జిల్లాలో సాగు కోసం నీటిని వాడుకుంటే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. గస్తీలు పెడుతున్నారు. కర్ణాటకలో ఆరుతడి పంటలకు నీళ్లు అందిస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం హెచ్ఎల్‌సీ కింద పంటలు వద్దు.. హంద్రీనీవా నీటిని వాడుకోవద్దు అంటున్నారు. సాగుకు అవసరం మేరకు నీటిని ఎలా వాడుకోవాలో కనీసం ఆలోచన చేయరా? రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తామని చంద్రబాబు అంటున్నారు. ముందుగా పండ్ల తోటలను కాపాడు స్వామీ అని చంద్రబాబును కోరుతున్నాం. మరో రెండు నెలలు ఇదే పరిస్థితి కొనసాగితే చెట్లకు ట్యాంకర్లతో నీటిని పెట్టాల్సి వస్తుంది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించి సీఎంను కలవాలి. రాయలసీమకు ఎక్కువగా నీరు విడుదల చేయాలని కోరాలి. కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు ఈ




విషయంలో ఏమీ చేయలేరు.

నీటి సమస్యపై కాలవ శ్రీనివాసులు మాత్రమే మాట్లాడారు. మిగిలిన వాళ్లకు బాధ్యత లేదా? ఉరవకొండ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు, ధర్మవరం పరిధిలో హెచ్ఎల్‌సీ నీళ్లు అవసరం అవుతాయి. అలాంటప్పుడు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలుగా మీరు మాట్లాడలేరా?

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా గత ఏడాది 52 టీఎంసీలు తెచ్చామంటున్నారు. అందులో 25 టీఎంసీల వరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే వాడామని అంటున్నారు. మార్చిలో హంద్రీనీవా ద్వారా నీటి విడుదల ఆగింది. మరి వచ్చిన నీళ్లన్నీ ఎక్కడకు వెళ్లాయి?

రూ.3800 కోట్లతో హంద్రీనీవా సామర్థ్యం పెంచాం. 3850 క్యూసెక్కులు తెస్తున్నాం అంటున్నారు. కానీ ఈ రోజుకీ 12 పంపులు ఆడడం లేదు. మరి 3850 క్యూసెక్కులకు ఎలా తీసుకొస్తున్నారు?

హంద్రీనీవా ద్వారా 3850 క్యూసెక్కులను ఎందుకు తీసుకురావడం లేదు? పోతిరెడ్డిపాడు ద్వారా 40 వేల క్యూసెక్కులను కాకుండా 7 వేలకే ఎందుకు పరిమితం అవుతున్నారు? ఈ రెండు ప్రాజెక్టుల సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేయాలి.

కరువు సీమ గురించి ఆలోంచిచే బాధ్యత ఎవరికీ లేదా?

హెచ్ఎల్ఎంసీ, నార్త్ కెనాల్, సౌత్‌కెనాల్, జీబీజీ కింద 80 వేల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగయ్యాయి. కనీసం ఆ పంటలకు నీరు అందిస్తే రైతులు, పశువులకు గ్రాసం కోసం ప్రయోజనం చేకూరుతుంది.

హంద్రీనీవా ద్వారా 25 టీఎంసీలు తీసుకువచ్చేందుకు ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా సీఎంను కలవండి.

ఉద్యాన పంటలు ఎండిపోకుండా రక్షక తడులు అందించండి. వీబీజీరాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.

పశుగ్రాసం కొరత రాకుండా ఉండేందుకు ఇప్పటికే బోర్లు ఉన్న రైతులకు పరిహారం అందజేసి అక్కడ పశుగ్రాసం పెంచండి.

ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. చాలా మంది రైతులు అన్నీ సిద్ధం చేసుకుని పంటలు వేయలేదు. ఆ రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా ఇస్తామన్న భరోసాను ఇవ్వండి.

జిల్లాలో మళ్లీ వలసలు కొనసాగకుండా చర్యలు తీసుకోండి. ఇప్పటికే రెండేళ్ల వ్యవధిలో 200 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాలకు పరిహారం అందజేండి.

శ్రీశైలం నుంచి రాయలసీమకు ఎక్కువ నీటిని తీసుకొచ్చేలా చర్యలు తీసుకోండి.

# స్వర్ణ గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ వడ్డే దలవాయి రమాదేవి కి వినతి

**అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 :**

**ఈరోజు రాష్ట్ర గవర్నర్ కోట లో ఎంపికైన గౌరవ శాసన మండలి సభ్యురాలు ఎమ్మెల్సీ శ్రీమతి వడ్డే దలవాయి రమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన గ్రామ వార్డు సచివాలయం అనంతపురం జిల్లా జేఏసీ నాయకులు . ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ప్రమోషన్ ఛానల్, నోషనల్ ఇంక్రిమెంట్స్, ఆటోమెటిక్ అడ్వాన్స్ స్కీం పైన కూడా శాసనమండలిలో మాట్లాడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు సుధాకర్ లక్ష్మీనారాయణ మల్లికార్జున వరప్రసాద్ శివ శంకరయ్య విమల ఓం ప్రకాష్ మహేష్ నాయక్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు**



# కమల్ అమృత్ వాణి-236



నమ్రతా భూషణం పుంసాం న విద్యా కేవలం యశః।
వినయేనైవ శోభంతే గుణాః సర్వే నరస్య హి॥ తాత్పర్యం.

వినయం మనిషి వ్యక్తిత్వానికి అత్యంత అందమైన ఆభరణం.

ఎంత విద్య ఉన్నా వినయం లేకపోతే దాని విలువ తగ్గుతుంది.

గొప్పతనం తెలిసినవాడు తన గొప్పతనాన్ని ప్రదర్శించడు. ఇతరులను గౌరవించడం వినయానికి మొదటి లక్షణం. వినయంతో మాట్లాడే వ్యక్తి అందరి హృదయాలను గెలుచుకుంటాడు. అహంకారం జ్ఞానాన్ని కూడా మసకబార్చుతుంది.

వినయం ఉన్న చోట జ్ఞానం మరింత ప్రకాశిస్తుంది.కాబట్టి గుణాలన్నింటికీ వినయమే అందమైన అలంకారం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# విద్యార్థి కుటుంబానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే అమిలినేని

**-ఎస్సీ వసతి గృహంలో గోడ కూలి మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులను పరమార్శించిన ఎమ్మెల్యే**

**-50,000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**



శెట్టూరు మండల, కదిలించే వార్త, ఆగస్టు 23 : అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో ఆడుకుంటుండగా పాత గోడ కూలి 8వ తరగతి చదువుతున్న




హర్షవర్ధన్ మృతి చెందగ, అక్షయ్ అనే మరో విద్యార్థికి కాలు విరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి విద్యార్థి మృతదేహం పరిశీలించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని, తాము కూడా అండగా ఉంటామని, అప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు 50,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..

# లోకేష్ పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ విప్ తో చర్చించిన ఎమ్మెల్యే అమిలినేని

రాయదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 23 :ఈ నెల 25న రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లులో విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లపై రాయదుర్గంలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు స్వగృహంలో చర్చించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ రెడ్డి, సీనియర్ నాయకుడు మోరెపల్లి చౌలం మల్లికార్జున, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, టీడీపీ నాయకులు..



# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తొలగి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక హోమం




పెనుకొండ, కదిలించే వార్త, ఆగస్టు 23 :

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి, సకాలంలో విస్తారంగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవితమ్మ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు.పెనుకొండలోని తన నివాసంలో మంత్రి సవితమ్మ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాలు నిండాలని, పంటలకు అవసరమైన నీరు సమృద్ధిగా లభించాలని ఆమె ప్రార్థించారు.సకాలంలో విస్తారమైన వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అన్నదాతలు సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని మంత్రి సవితమ్మ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజల సందర్భంగా ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి కుటుంబ సభ్యులతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 23: ఆదివారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... టంగుటూరి ప్రకాశం పంతులు గారు అసమానమైన గుండె ధైర్యం కలిగిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడి, ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని గుర్తుచేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలు, ధైర్యసాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో, ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ ముందుకూ సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్ఓ కొండయ్య, ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి తహసీల్దార్ సంహిత పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి




అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 23 :

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు.– క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback Å£” #ûsÁTÔáT+<Š“ nH •sÁT.– అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.– ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- : ఆగస్టు 24వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ**

**- : సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..**

**- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి**

**- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 23 :

– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**ఆగస్టు 24వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

– ఆగస్టు 24వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.



## స్పెషల్ క్యాంపెయిన్ డే, హియరింగ్, క్లెయిమ్స్ పరిష్కారం వేగవంతం చేయాలి

**-జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు, 23:ఓటర్ల నమోదు, సవరణలకు సంబంధించిన ప్రక్రియలను నిర్ణీత గడువులోగా, పూర్తి పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ బంగ్లా నుండి ఇఆర్వో, ఏఇఆర్వో లతో జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్వో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక ప్రచార దినోత్సవం ఎస్.ఐ.ఆర్ క్లెయిమ్స్ డెలివరీ, మరియు హియరింగ్ ప్రక్రియల పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష జరిపారు.ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల నమోదు, అభ్యంతరాల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి.హియరింగ్ నోటీసులు అందిన ప్రతి ఒక్క ఓటరు నిర్దేశిత తేదీన తప్పనిసరిగా హాజరయ్యేలా ఇఆర్వోలు, ఏఇఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలి.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య , నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు 24 న రేవెన్యు భవన్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**-అర్జీలను "meekosam.ap.gov.in" వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**-అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**-జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు 23:

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది.ప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత వేదికకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గారు కోరారు.ఈ నెల 24న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా »»meekosam.ap.gov.inµµ లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. రేవెన్యు భవన్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు.

మదనపల్లె క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 23 :

ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని మదనపల్లె లోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటంలో బ్రిటీష్ తుపాకీ తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ధీరుడని, ఆయన ధైర్యం మరియు నిస్వార్థ ప్రజాసేవ నేటి సమాజానికి ఆదర్శనీయమని అదనపు ఎస్పీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) యు.రంగనాథ్ బాబు, ఆర్ఎస్ఐ లు శ్రీనివాస్, మగ్బుల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# SIR నోటీసుల పంపిణీ, ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు,23:

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (SIR) ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం తానిఖీ చెసిన కలెక్టర్,జిల్లాలో జరుగుతున్న ూ×= నోటీసుల పంపిణీ, సహాయక పత్రాల సేకరణ మరియు ఓటర్ల ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. SIR ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులు ఓటర్లకు ఏ విధంగా పంపిణీ అవుతున్నాయో కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.నోటీసులు అందజేసే సమయంలో ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధార పత్రాలు మరియు నమోదు వివరాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో బి.ఎల్.ఓలు సేకరిస్తున్న రికార్డులను పక్కాగా నిర్వహిస్తుండాలని ఆదేశించారు.హీరింగ్ (విచారణ) కు తప్పనిసరిగా హాజరుకావాలి.అధికారుల ద్వారా నోటీసులు అందుకున్న పౌరులు, నోటీసులో పేర్కొన్న గడువు తేదీన తప్పనిసరిగా సంబంధిత విచారణకు (Hearing) హాజరుకావాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎంతమందికి నోటీసులు అందజేశారు, ఎంతమంది హీరింగ్కు హాజరయ్యారనే పూర్తి సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పంపిణీ ప్రక్రియ వేగవంతం చేసి, బాధ్యులందరూ విచారణ ప్రక్రియకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బి.ఎల్.ఓ సెంటర్లలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం శని మరియు ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు వీలు కల్పించినట్లు తెలిపారు.కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునేవారు ఫారమ్-6, తొలగింపుల కోసం ఫారమ్-7, సవరణలు లేదా చిరునామా మార్పుల కోసం ఫారమ్-8 ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని బి.ఎల్.ఓలను కలిసి దరఖాస్తులను సమర్పించి ఓటరు హక్కును సమీక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కోరారు.ఈ కార్యక్రమములో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.



# నేర ప్రవృత్తి వీడి... సమాజంలో గౌరవంగా జీవించండి.

**- రౌడీ షీటర్లు, పాత నేరస్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్.**





మదనపల్లె క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 23 :

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.నేర ప్రవృత్తిని వీడి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో సమాజంలో జీవించాలని అధికారులు స్పష్టంగా సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# 'ఇన్సాఫ్' ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.జాఫర్**

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 :

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలను ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన కలెక్టరేట్ ఎదుట ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.జాఫర్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఇన్సాఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "బద్లావ్ జరూరి హై "- మార్పు కావాలి... "మోడీ హటావో దేశ్ బచావో"లో భాగంగా దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 2014లో అధికారంలో వచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు హామీలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని అన్నారు. పర్యాటక ప్రాంతం పెహల్గాములో కేంద్ర ప్రభుత్వ అసమర్ధత వల్ల నలుగురు టెర్రరిస్టులు 28 మందిని పొట్టన పెట్టుకున్నారని అన్నారు. రైతులు గిట్టుబాటు ధర కోసం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు పరచాలని, మినిమం సపోర్ట్ ప్రైస్ (ఎంజూ) ఇవ్వాలని ఆందోళన చేస్తే 750 మంది ప్రాణ త్యాగాల వల్ల మోడీ జాతికి క్షమాపణ చెప్పి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నారని అన్నారు. నీట్, యూజీ ప్రశ్నాపత్రాల లీకేజీ వల్ల 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, పర్యావరణవేత్త సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్షలు,లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీ జంతర్మంతర్ ఉద్యమ ఫలితంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని చెప్పారు. బిజెపి పతనం ప్రారంభమైందని హెచ్చరించారు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా వక్ బోర్డుల స్వయం ప్రతి పత్తిని దెబ్బతీసి, ముస్లిం వర్గానికి చెందిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. వక్ఫ్ ఆస్తులు అనేవి ప్రభుత్వం ఇచ్చినవి కావు, పూర్వీకులు సమాజ శ్రేయస్సు మతపరమైన ప్రయోజనాల కోసం దానం చేసిన భూములను అదా నీ అంబానీలకు, కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్, ఉత్తరఖండ్ రాష్ట్రాలలో ముస్లిం ఏతరులను ఇద్దరినీ కమిటీలలో పెట్టారని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలో హిందువులే ఉండాలని, వక్ఫ్ ఆస్తుల రక్షణ, రాజ్యాంగబద్ధమైన స్వయం ప్రతిపత్తిని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి,తమ ప్రాణాలను త్యాగం చేసిన ముస్లిం వీరులని, వీరనారీమణులు ఎందరో ఉన్నారని అన్నారు. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విస్తరణను అడ్డుకుంటూ శ్రీరంగపట్నం యుద్ధంలో 1799లో వీర మరణం పొందిన మైసూర్ పులి టిప్పు సుల్తాన్. 1757 ప్లాసీ యుద్ధంలో బ్రిటిష్ వారి విస్తరణను అడ్డుకుంటూ ప్రాణాలర్పించిన బెంగాల్ చివరి నవాబు సిరాజ్ ఉద్ దౌలా, యుద్ధంలో అమరుడైన మౌల్వి అహ్మదుల్లా షా, పుస్తక విక్రేత విప్లవకారుడు పీర్ అలీ ఖాన్ పాట్నాలో బ్రిటిష్ వారిచే ఉరితీతకు గురైన వారు ఇలా ఎందరో ముస్లిములు దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి 664 పాఠశాలలు మూతపడ్డాయని, 5,86,666 మంది బడులకు దూరమయ్యారని అన్నారు. రాష్ట్రంలో 36 లక్షల ముస్లిం జనాభా ఉందని, ఉర్దూ స్కూల్స్ మూత పడుతున్నాయని అన్నారు. టీచర్ల శాతం ఒకటి, రెండు శాతం మాత్రమే, మూడు, నాలుగు,ఐదు తరగతులను ప్రభుత్వ పాఠశాలలో మ్యాపింగ్ చేయడం ద్వారా ఉర్దూ శాతం తగ్గిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంగ్లీషు, గణితం బోధన చేసే ఉపాధ్యాయులు ఉర్దూ బోధన చేయకపోవడం వల్ల స్టూడెంట్స్ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఉర్దూ టీచర్ల ఖాళీలను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణం ఉర్దూ స్కూల్స్,టీచర్ల పైన దృష్టి పెట్టవలసిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రామాల్లో,పట్టణాల్లో మూడు సెంట్లు,రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ఇల్లు కట్టుకోవడానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని క్యాబినెట్ కూడా ఆమోదించడం జరిగిందని, దీన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న కాలంలో ముస్లింలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి పోటీ చేసే అవకాశం కల్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ నగర గౌరవ అధ్యక్షులు అలీపీరా, అధ్యక్షులు చాంద్‌బాషా, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజాహుసేన్, తదితరులు పాల్గొన్నారు.




# ఏఐఎస్ఎఫ్ అనంతపురం నూతన నగర కమిటీ ఎన్నిక

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 : అఖిల భారత విద్యార్థి సమాఖ్య అనంతపురం నూతన నగర కమిటీని స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, నిర్మాణ వైద్యులు మల్లికార్జున, మాజీ జిల్లా కార్యదర్శి రమణయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులు కావాలని విద్యారంగ సమస్యల కోసం పోరాటాలు చేసి విద్య మాఫియాని అరికట్టాలని విద్యార్థులను కోరారునగర నూతన కమిటీనగర అధ్యక్షుడిగా సుస్మృత్, నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాని, నగర ప్రధాన కార్యదర్శిగా సమీర్, నగర కోశాధికారిగా సాయి, ఉపాధ్యక్షులు బాబ్జాన్, రాకేష్, రాజు తరుణ్ లు ఎంపిక కాగా, సహాయ కార్యదర్శులు గా ఆఫ్సాన్, అబ్దుల్, భాను ఎన్నికయ్యారు. నూతన కమిటీలో 17 మంది కార్యవర్గ సభ్యులు, 31 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడటం, పెరుగుతున్న ఫీజులను నియంత్రించడం, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టడం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్, హాస్టల్ సౌకర్యాలు, పాఠ్యపుస్తకాలు, మౌలిక వసతులు వంటి సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేసి విద్యా ప్రమాణాలను పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడేందుకు నగరంలోని అన్ని విద్యాసంస్థల్లో ఏఐఎస్ఎఫ్ ను మరింత బలోపేతం చేస్తామని, విద్యార్థులను చైతన్యవంతులను చేసి భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం చేస్తామని నూతన కమిటీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, నరసింహ యాదవ్, వంశీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఉమా మహేష్ విద్యార్థులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.



# (SKU) ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలు



అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 23 : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఫ్రాఖఖ) ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలను ఎస్కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకాశం పంతులు గారి దేశభక్తి, ధైర్యం, త్యాగం, ప్రజాసేవా స్ఫూర్తిని స్మరించుకున్నారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. రామచంద్ర, పరీక్షల నియంత్రణాధికారి శ్రీ శ్రీరామ్ నాయక్, ప్రజా సంబంధాల అధికారి డా. బి. సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ ఎం. తిమ్మప్ప, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. రామచంద్ర మాట్లాడుతూ, 1872లో జన్మించిన టంగుటూరి ప్రకాశం పంతులు చిన్ననాటి నుంచే అనేక కష్టాలను ఎదుర్కొని ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ఆయన విద్య కోసం తల్లి చేసిన త్యాగాలను, న్యాయవాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజకీయ నాయకుడిగా అందించిన సేవలను గుర్తుచేశారు.ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ, ప్రకాశం పంతులు గారి 154వ జయంతి సందర్భంగా ఆయన ధైర్యం, పట్టుదల, దేశభక్తి, నిస్వార్థ ప్రజాసేవను స్మరించుకోవడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. చిన్ననాట తండ్రిని కోల్పోయినప్పటికీ, తల్లి చేసిన త్యాగాలతో విద్యను కొనసాగించి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.విద్య కోసం ఆర్థిక సహాయం పొందేందుకు ప్రకాశం పంతులు గారు దాదాపు 25 మైళ్లు నడిచి వెళ్లి నిరాశతో తిరిగి వచ్చారని, అనంతరం మరో 25 మైళ్లు నడిచి ఇంటికి చేరిన తరువాత ఆయన తల్లి తన పట్టు చీరను తాకట్టు పెట్టి విద్యకు అవసరమైన డబ్బును సమకూర్చిన సంఘటనను ఉపకులపతి గుర్తుచేశారు. "రేపు లేనట్టుగా జీవించండి, శాశ్వతంగా జీవించబోతున్నట్టుగా నేర్చుకోండి" అనే ఆలోచనను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.ప్రకాశం పంతులు పేదరికంలో జన్మించి, ప్రతిభతో విజయవంతమైన న్యాయవాదిగా ఎదిగి, అనంతరం ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఉపకులపతి పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సీ ప్రీమియర్‌గా 1946 ఏప్రిల్ 30 నుంచి 1947 మార్చి 23 వరకు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 1953 అక్టోబర్ 1 నుంచి 1954 నవంబర్ 15 వరకు సేవలందించారని తెలిపారు.1928లో జరిగిన సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమంలో ప్రకాశం పంతులు ప్రదర్శించిన అసాధారణ ధైర్యాన్ని ఉపకులపతి వివరించారు. బ్రిటిష్ పోలీసుల తుపాకులకు ఎదురుగా తన ఛాతీని చూపిస్తూ కాల్చమని సవాలు చేసిన ఆయన నిర్భయ వైఖరి కారణంగానే ఆయనకు "ఆంధ్ర కేసరి" అనే బిరుదు లభించిందని తెలిపారు.మహాత్మా గాంధీ సిద్ధాంతాల ప్రభావంతో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రకాశం పంతులు కీలక పాత్ర పోషించారని, 1921లో "స్వరాజ్య" అనే జాతీయవాద పత్రికను స్థాపించి స్వాతంత్ర్యం, స్వరాజ్య భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. ప్రజా పార్టీ స్థాపనతో పాటు ఆంధ్ర ప్రాంత రాజకీయ, సామాజిక అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. విజయవాడలోని కృష్ణానదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజీ కూడా ఆయన వారసత్వానికి గుర్తుగా నిలిచిందని తెలిపారు.ప్రకాశం పంతులు జీవిత చరిత్ర ఆధారంగా 1983లో తాను "ఆంధ్ర కేసరి" తెలుగు చిత్రాన్ని చూసిన విషయాన్ని ఉపకులపతి గుర్తుచేశారు. విద్యార్థులు ఇటువంటి చారిత్రక, జీవిత చరిత్ర ఆధారిత చిత్రాలను వీక్షించడంతో పాటు ప్రముఖుల జీవిత చరిత్రలను చదివి వారి నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు."న్యాయవాదిగా, విద్యార్థిగా, ఉపాధ్యాయుడిగా, నాయకుడిగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రాయులు. జీవితాంతం ఎదురైన కష్టాలు, సవాళ్లను ధైర్యం, పట్టుదలతో అధిగమించి ఆయన చూపిన మార్గం తరతరాలకు స్ఫూర్తిదాయకం" అని ఉపకులపతి అన్నారు.కార్యక్రమానికి ముగింపుగా తెలుగు విభాగం అకడమిక్ కన్సల్టెంట్ డా. నాగేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏపీడబ్ల్యూజేఎఫ్ , ఏపీబీజేఏ ఉమ్మడి నెల్లూరు జిల్లా మహాసభ మహా డిమాండ్లు



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 23 :

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ ఉమ్మడి నెల్లూరు జిల్లా సదస్సులో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, 50 శాతం స్కూల్ ఫీజు రాయితీపై ప్రభుత్వంతో చర్చిస్తాం

చిన్న, మధ్యతరహా పత్రికల పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్,

30% యాడ్స్ వాటా కేటాయించాలని ఏపీఎంఎస్‌డీపీజేఏ' సంఘం డిమాండ్

నెల్లూరులో ఘనంగా 'ఏపీఎంఎస్‌డీపీజేఏ' (APMSDPJA) లోగో ఆవిష్కరణ

రాజధాని వార్తలు, నెల్లూరు:

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా పాత్ర అత్యంత కీలకమని, సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని సర్వేపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (APWJF), @|Ó;Cñ@ (APBJA) ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'ఆంధ్రప్రదేశ్ మీడియం, స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్' (ఫ్రామీణ్ణాజీూ) అధికారిక లోగోను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు ఆవిష్కరించారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి: సోమిరెడ్డి

ప్రభుత్వాలు, అధికారులు తీసుకునే నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారధులు జర్నలిస్టులేనని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొనియాడారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో మండలాల వారీగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు దక్కేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యేలా చూస్తామన్నారు.

ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ పథకం అమలు, అణగారిన వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించేలా మీడియా కార్యాచరణ ఉండాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మీడియం, స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ

చిన్న, మధ్యతరహా పత్రికల ప్రధాన డిమాండ్ల ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని ప్రజా ప్రతినిధులను,అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 300కి పైగా పత్రికలు, 5,000 మంది పాత్రికేయుల జీవనోపాధి ఆధారపడి ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికల పరిరక్షణకు సంఘం పలు కీలక తీర్మానాలను ప్రభుత్వం ముందుంచింది:

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు: చిన్న, మధ్యతరహా పత్రికల మౌలిక సదుపాయాలు, రుణ సహాయం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

ప్రభుత్వ ప్రకటనల్లో 30% వాటా: సీఎం హామీ మేరకు ప్రభుత్వ ప్రకటనలలో 30 శాతం వాటాను చిన్న, మధ్యతరహా దినపత్రికలు, పీరియాడికల్స్‌కు తప్పనిసరిగా కేటాయించాలి.

సులభతర విధానం: ప్రచురణల క్రమబద్ధత కోసం పీఐబీ (ఫ్రా×దీ) తరహా ఆన్‌లైన్ అప్‌లోడ్ విధానాన్ని ప్రవేశపెట్టాలి.

పత్రికల ఎంపానల్‌మెంట్ (వఎజూఖఅవశ్రీఎవత్) ప్రక్రియను ఏడాదికి రెండుసార్లు (ప్రతి ఆరు నెలలకు ఒకసారి) తప్పనిసరిగా నిర్వహించాలని కోరుతున్నాము. అలాగే, ఈ ప్రక్రియలో పక్ష పత్రికలను (టశీతీఅఇస్త్రష్ట్రశ్రీఎ జూబఎశ్రీఅషుఅశీఅం) కూడా చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

కార్యక్రమాలు మరియు ప్రముఖ ఎంఖాల పర్యటనలకు సంబంధించిన వార్తల కవరేజీలో మధ్య తరహా మరియు చిన్న పత్రికలకు తగిన ప్రాతినిధ్యం తప్పనిసరిగా కల్పించాలని కోరుతున్నాము.

సంక్షేమ పథకాలు: సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, ప్రమాద బీమా సౌకర్యం, సి ఆర్ మీడియా అకాడమీ బోర్డులో ప్రాతినిధ్యం , నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించాలి.

వృత్తి విలువలు కాపాడాలి: వక్తల పిలుపు

సదస్సులో పాల్గొన్న శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూనే, రాజకీయ ప్రయోజనాలకు తావులేకుండా నిష్పాక్షికంగా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లు స్థలాలు ఇవ్వాలని, రాష్ట్రమంతా ఫీజు రాయితీని అమలు పరచాలని, కేంద్రం తీసుకొచ్చిన ఆ చట్టాల వల్ల జర్నలిస్టుల పనితీరుకు పెద్ద సమస్యగా మారిందని, విధి నిర్వహణలో గోప్యత చాలా ఇబ్బందికరంగా మారుతోందని ఆ చట్టాలను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని కోరిన

---APWJF, APBJA ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు.

అలాగే కేంద్రం తీసుకొచ్చిన ఆ చట్టాల వల్ల జర్నలిస్టుల పనితీరుకు పెద్ద సమస్యగా మారిందని, జర్నలిస్ట్ వృత్తికే ప్రమాదం వచ్చిందని, తప్పులను ప్రశ్నిస్తే ఈడీ దాడులు, ప్రజా సమస్యల్ని సమాజానికి తెలియజేయాలని, లేకుంటే జర్నలిజం మీద ప్రజల్లో కూడా గౌరవం తగ్గిపోతుందని ఞాౌజీఖీ,ఞాదీజీూ ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకట్రావ్ తెలిపారు.జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ రోజుల్లో వార్తని ఎవరూ దాచి పెట్టలేరు, 150 కోట్ల మంది ప్రజల్లో ఎవరో ఒకరు బయటకు తీసుకువస్తారు, జీతాలు లేకుండా పని చేసేది జర్నలిస్టులు మాత్రమే ---ఏపీబీజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ శ్రీనివాసులునాలుగొద్దు...ఒకటే పెట్టండి, మీరు లేకపోతే నేను లేను, నా ఉద్యమాలను బాగా గౌరవించింది పాత్రికేయులే. జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా.

– APWJF, APBJA ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో ఎమ్మెల్యే కోటంరెడ్డి

కారణం మనమే...జర్నలిజంలో నైతిక విలువలు దిగజారిపోయాయి.ఐక్యత లేకపోవడమే ఇందుకు కారణం.రాజకీయ నేతలకు తొత్తులుగా వ్యవహరించడం మానుకోవాలి.

–APWJF,APBJA ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో సీరియర్ జర్నలిస్ట్ జయరాజ్

జర్నలిస్టులపై వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంచలన కామెంట్స్–

ఏదో ఒక రాజకీయ నాయకుడుకి కొమ్ము కాయద్దు. రాజకీయ లబ్ధి కోసం జర్నలిజాన్ని ఉపయోగించొద్దు. తప్పు చేస్తే చూపించే ధైర్యం ఉండాలి. ఆ ప్రయత్నాలకు జర్నలిస్టులు సహకరించొద్దు

–APWJF,APBJA ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

–APWJF,APBJA ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైంది. ప్రజలకి, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం.జర్నలిస్టుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తాంబి

–APWJF,APBJA ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి సదస్సులో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు.

ఈ కార్యక్రమంలో ఞాౌజీఖీ


రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

యన్ వెంకట్రావు, జి ఆంజనేయులు,


APBJA ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,

ఉమ్మడి జిల్లా స్థాయి నాయకులు బాలకృష్ణ , సుధాకర్, ఇంకా ఆంధ్రప్రదేశ్ మీడియం, స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్

రాష్ట్ర అధ్యక్షులు పి. హుస్సేన్ ఖాన్, నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బి. సుబ్రహ్మణ్యం, సీనియర్ పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయంతం చేశారు.




# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి.అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది.ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు. హై (20 ), మీడియం (17 ), లోసైండ్ (10 ) ఫిల్టర్లతో ఇవి అందుబాటులో ఉన్నాయి.మెమ్బ్రేన్ ఫిల్టర్ టెక్నాలజీతో వీటిని తయారుచేశారు. ఈ టెక్నాలజీ వల్ల ట్రాఫిక్ లేదా ట్రావెలింగ్ సమయంలో ఎలాంటి డిస్టబెన్స్ లేకుండా వాయిస్ క్లియర్‌గా వినపడుతుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710